శ్రీ హరిహర అష్టోత్తర శతనామ స్తోత్రమ్


- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ హరిహర అష్టోత్తర శతనామ స్తోత్రమ్

- భావార్థముతో - ... (యమ ప్రోక్తం) ...

శ్రీ హరిహర అష్టోత్తర శతనామ స్తోత్రము శ్రీ యమధర్మరాజు చే ప్రకటించబడినది. ఈ స్తోత్రములో యమధర్మరాజు, తన దూతలను, ఎవరైతే ఈ హరిహర నామములను నిత్యం ఉచ్చరిస్తుంటారో, వారి జోలికి వెళ్లవద్దని ఆదేశించాడు.

01. గోవిన్ద మాధవ ముకున్ద హరే మురారే
శంభో శివేశ శశిశేఖర శూలపాణే।
దామోదరాచ్యుత జనార్ధన వాసుదేవ
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా! ఎవరైతే నిత్యము గోవిందా, మాధవా, హరీ, మురారీ, దామోదరా, అచ్యుతా, జనార్ధనా, వాసుదేవా అనీ – శంభో, శివా, చంద్రశేఖరా, శూలపాణీ అని స్మరిస్తూ ఉంటారో, వారి జోలికి వెళ్ళకండి.

– – – === – – –

02. గఙ్గాధరాన్ధకరిపో హర నీలకణ్ఠ
వైకుణ్ఠ కైటభరిపో కమఠాబ్జపాణే।
భూతేశ ఖణ్డపరశో మృడ చణ్డికేశ
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా! ఎవరైతే నిత్యము గంగాధరా, అంధకాసురవైరీ, హరా, నీలకంఠా, భూతనాథా, పరశువును ధరించినవాడా, మృడా, చండికానాథా అనీ – వైకుంఠా, మధుకైటభ సంహారీ, హస్తమున పద్మమును ధరించినవాడా అని స్మరిస్తూ ఉంటారో వారి జోలికి వెళ్ళకండి.

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

03. విష్ణో నృసింహ మధుసూదన చక్రపాణే
గౌరీపతే గిరిశ శఙ్కర చన్ద్రచూడ।
నారాయణాసురనిబర్హణ శార్ఙ్గపాణే
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా, ఎవరైతే నిత్యము ఓ విష్ణూ, నారసింహా, మధుసూదనా, చక్రపాణీ, అసుర సంహారీ, ధనుర్ధారీ అనీ, వైకుంఠా, మధుకైటభ సంహారీ, హస్తమున పద్మమును ధరించినవాడా అనీ – గౌరీనాథా, గిరీశా, శంకరా, చంద్రచూడా అని స్మరిస్తూ ఉంటారో, వారి జోలికి వెళ్ళకండి.

– – – === – – –

04. మృత్యుఞ్జయోగ్ర విసమేక్షణ కామశత్రో
శ్రీకాన్త పీతవసనాంబుద నీల శౌరే।
ఈశాన్య కృత్తివసన త్రిదశైకనాథ
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా! ఎవరైతే నిత్యము మృత్యుంజయా, గరళమును స్వీకరించినవాడా, మన్మధవైరీ, ఈశానా, కృత్తివాసన, త్రిలోకాధీశ్వరా అనీ – లక్ష్మీనాధా, పీతాంబరధారీ, నీలమేఘశ్యామా అని స్మరిస్తూ ఉంటారో వారిజోలికి వెళ్ళకండి.

– – – === – – –

05. లక్ష్మీపతే మధురిపో పురుషోత్తమాద్య
శ్రీకణ్ఠ దిగ్వసన శాన్త పినాకపాణే।
ఆనన్దకన్ద ధరణీధర పద్మనాభ
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

Kiron Type Institute

యమదూతలారా, ఎవరైతే నిత్యము లక్ష్మీపతీ, మధుకైటభవైరీ, పురుషోత్తమ, ఆద్యుడా, ఆనంద దాయకుడా, భూమిని ధరించినవాడా, పద్మనాభా అనీ – పవిత్రమైన కంఠము కలవాడా, దిగంబరా, శాంత స్వరూపా, పినాకపాణీ అని స్మరిస్తూ ఉంటారో, వారి జోలికి వెళ్ళకండి.

- - - === - - -

06. సర్వేశ్వర త్రిపురసూదన దేవదేవ
బ్రహ్మణ్యదేవ గరుడధ్వజ శఙ్ఖపాణే।
త్ర్యక్షోరగాభరణ బాలమృగాఙ్కమౌలే
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా! ఎవరైతే నిత్యము సర్వేశ్వరా, త్రిపురములను కూల్చినవాడా, దేవాధిదేవా, త్రినేత్రుడా, చంద్రశేఖరా, నాగాభరణా, గంగాధరా అనీ – బ్రహ్మణ్యదేవా, గరుడధ్వజా, శంఖ చక్రధారీ అని స్మరిస్తూ ఉంటారో, వారి జోలికి వెళ్ళకండి.

- - - === - - -

07. శ్రీరామ రాఘవ రమేశ్వర రావణారే
భూతేశ మన్మథరిపో ప్రమథాధినాథ।
చాణూరమర్దన హృషీకపతే మురారే
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా! ఎవరైతే నిత్యము శ్రీరామ, రాఘవా, లక్ష్మీనాథా, రావణ సంహారీ, చాణూరమర్దనా, హృషీకపతీ, మురారీ అనీ, భూతనాథా, మన్మథవైరీ, ప్రమథ

గణములకు నాయకుడా అని స్మరిస్తూ ఉంటారో, వారి జోలికి వెళ్ళకండి.

- - - === - - -

08\. శూలిన్ గిరీశ రజనీశ కలావతంస
కంసప్రణాశన సనాతన కేశినాశ।
భర్గ త్రినేత్ర భవ భూతపతే పురారే
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా, ఎవరైతే నిత్యము శూలధారీ, గిరీశా, రజనీశా, చంద్రరేఖను ధరించినవాడా, భర్గా భవా, భూతపతీ, త్రిపురవైరీ అనీ – కంస సంహారీ, సనాతనా, కేశిని మర్ధించినవాడా అని స్మరిస్తూ ఉంటారో, వారి జోలికి వెళ్ళకండి.

- - - === - - -

09\. గోపీపతే యదుపతే వసుదేవసూనో
కర్పూరగౌర వృషభధ్వజ ఫాలనేత్ర।
గోవర్ధనోద్ధరణ ధర్మధురీణ గోప
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా! ఎవరైతే నిత్యము గోపీనాథా, యదుకులతిలకా, వసుదేవసుతా, గోవర్ధనోద్ధారా, ధర్మపరిపాలకా అనీ – ధవళవర్ణుడా, వృషభధ్వజుడా, ఫాలనేత్రుడా అని స్మరిస్తూ ఉంటారో, వారి జోలికి వెళ్ళకండి.

- - - === - - -

10\. స్థాణో త్రిలోచన పినాకధర స్మరారే
కృష్ణానిరుద్ధ కమలాకర కల్మషారే।

విశ్వేశ్వర త్రిపథగార్ద్రజటాకలాప
త్యాజ్యా భటా య ఇతి సన్తతమామనన్తి॥

యమదూతలారా! ఎవరైతే నిత్యము, త్రినేత్రుడా, చలనము లేనివాడా, పినాకధారీ, విశ్వేశ్వరా, వేదములచే స్తుతించ బడినవాడా, జటాజూటధారీ అనీ – కృష్ణా, అనిరుద్ధా, కల్మషమును హరించేవాడా అని స్మరిస్తూ ఉంటారో వారి జోలికి వెళ్ళకండి.

– – – === – – –

11. అష్టోత్తరాధికశతేన సుచారునామ్నాం
సన్దర్భితాం లలితరత్న కదంబకేన।
సన్నాయకాం దృఢగుణాం నిజకణ్ఠగతాం యో
కుర్యాదిమాం స్రజమహో స యమం న పశ్యేత్॥

విలువైన మణులతో కూర్చబడిన హారమువంటి స్థిరమైన లక్షణములు కలిగిన ఇరువురు దేవతల ఈ శతాధిక నామములు అందరిచే కీర్తించబడి, వారికి యమభయము లేకుండా కాపాడుగాక.

– – – === – – –

12. ఇత్థం ద్విజేన్ద్ర నిజభృత్యగణాన్సదైవ
సంశిక్షయేదవ నిగాన్స హి ధర్మరాజః
అన్యేఽపి యే హరిహరాఙ్కధరా ధరాయాం
తే దూరతః పునరహో పరివర్జనీయాః॥

ధర్మస్వరూపుడైన యమధర్మరాజు తన దూతలకు ఆదేశించిన హరిహరనామములు అన్ని లోకములలోనూ యమభయమును తొలగించి, భూమిపైగల భేదభావములను

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

తొలగిస్తాయి.

\- - - === - - -

అగస్త్య ఉవాచ:

13. యో ధర్మరాజ రచితాం లలిత ప్రబన్ధామ్
నామావళిం సకలకల్మషబీజ హన్త్రీమ్।
ధీరోఽత్ర కౌస్తుభభృతః శశిభూషణస్య
నిత్యం జపేత్స్తనరసం న పిబేత్స మాతుః॥

యమధర్మరాజుచే ప్రకటించబడి హరిహర నామములతో కూడిన ఈ అద్భుతమైన స్తోత్రము అన్ని పాపములను తొలగించి, చంద్రశేఖరుని, కౌస్తుభధారుని ఆశీస్సులతో, మరలా తమ మాతృ క్షీరమును త్రాగవలసిన అవసరము రాదు అనగా పునర్జన్మ ఉండదు.

\- - - === - - -

14. ఇతి శృణ్వన్కథాం రమ్యాం శివశర్మా ప్రియేఽనఘామ్।
ప్రహర్షవక్త్రః పురతో దదర్శ సరసీం పురీమ్॥

\- - - === - - -

\- - ఇతి శ్రీస్కన్దమహాపురాణే కాశీఖణ్డ పూర్వార్ధే యమప్రోక్తం కృత

“ హరిహరాష్టోత్తర శతనామ స్తోత్రమ్ ” సంపూర్ణమ్ - -

\- - - === - - -

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)